- **అపో. కార్యములు 5:29 :-** మనుష్యులకు కాదు మేము దేవునికే లోబడవలెనుగదా!
- **అపో. కార్యములు 20:26-27 :-** దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదని, సమస్తమును మీకు బోధించి లోబడి జీవించుదని అపో పౌలు చెప్పాడు.
- **2 తిమోతి 2:15 :-** సత్యవాక్యమును సరిగా ఉపదేశించేవానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరుచుటకు జాగ్రత్త పడుము.
- మనమును వాటిని గమనించి లోబడి జీవించాలని ఎరిగిన వారైయున్నాము.
- **2 తిమోతి 3:14-4:4 :-** నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా ఉండుము.

  దైవావేశమువలన (Breathed out of God) కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఎరిగి యుండాలి.
- **యూదా 1:3 :-** పరిశుద్ధులను ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరును పోరాడవలెననిన సంగతి ఎరిగియుండాలి.

**ప్రారంభకాల సంఘములు :-** మొదటి శతాబ్దపు క్రైస్తవులు క్రీస్తు రక్షణ సువార్తను ఆకాశము క్రింద వున్న సర్వ సృష్టికి సువార్త ప్రకటించిరి. కొలస్స 1:23.

ప్రస్తుతం ముద్రించబడుతున్న చిన్న చిన్న కరపత్రికలు, రేడియో, టి.వి, ఇంటర్‌నెట్ లేని సమయములోనే - ఆది క్రైస్తవులు దేవుని మీదనున్న ప్రేమ, భయము, భక్తిని, సత్యమును నెరిగిన ఆది అపోస్తలులు, క్రీస్తు కొరకు త్యాగం చేసి హత సాక్షులుగా మరణించిన వారిని వెంబడించి పరిశుద్ధ గ్రంథం - బైబిలు వచ్చిన తర్వాత, ఉత్సాహంతో, ప్రోత్సహించబడి చిన్న నగరాలకు, పెద్దనగరాలకు, గ్రామాలకు, ప్రతి పట్టణముల మధ్య సంచరించి, చుట్టు ప్రక్కనున్న ప్రతి ప్రాంతమునకు వెళ్ళి క్రీస్తు సంఘమును స్థాపించారు.

అయితే ప్రస్తుతము మనకు లభించిన కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్ట్... ట్రైన్, బస్, టూ వీలర్.

వీటన్నిటిని బట్టి గమనించి చూస్తే మనం ఇంకా ఎలా చేయాలి? నశించిపోయే ఆత్మలను రక్షించి క్రీస్తు శరీరమనే క్రీస్తు సంఘములో స్థిరమైన అస్థిరులుగా, మొదటి శతాబ్దపు క్రైస్తవులకున్న దృఢభక్తి, నమ్మకము దేవుని యందు ప్రేమ మనకును అవసరమని దేవుని కృప ద్వారా రక్షణను సంఘ సత్యమును పరిశీలించి వాక్యములను కనిపెట్టి గ్రహించుట వలన మనకు మనమే ఘనులైయుండుటకు దారితీయును. ఆమెన్.

Presented by :

CHRIST WAY BIBLE INSTITUTE

**CHURCH OF CHRIST**

**E-mail : christwaybible@gmail.com**

# దేవుని సంకల్పం (God's Plan)

## 1. సంఘమును స్థాపించి లోకమును రక్షించడమే

ఈ లోకము పుట్టకమునుపే దేవుని సంఘ సంకల్పన దేవుని వశములో ఉన్నది. ఎఫెసీ. 1:4. - సంఘము ఎట్లు అభివృద్ధి చెందుతుందని సంఘ ఎదుగుదలకు రక్షణ ప్రాముఖ్యతను దేవుడు ఎరిగివున్నాడు - ఆయన సంకల్పంలో పిలువబడినవారి ప్రయాస ప్రాముఖ్యము.

దేవుడు తన సంకల్పాన్ని క్రీస్తు ప్రధాన శిష్యులకు తెలియపరచాడు. ఏసు శిష్యులు ఆ సంకల్పాన్ని వెంబడిస్తూ క్రీస్తు మరణ, పునర్థానం తర్వాత వచ్చిన మొదటి పస్కా పండుగ దినాన ఆ క్రియను జరిగించారు. అపో. కార్యములు 2:1-47 వరకు చదవండి.

మొదటి శతాబ్దపు క్రైస్తవులు దేవుడు వారికి బోధించిన విధానాన్నే వారు గైకొన్నారు.

మొదట యెరుషలేములో 3000 వేల మందితో ప్రారంభించిన సంఘము యూదయంతట, సమరియా లోను భూమి చివరివరకు అభివృద్ధి పొందింది.

ఈ రోజుల్లో కూడా క్రైస్తవులైన మనమును దేవుడు చెప్పినట్లుగా చెప్పిన ప్రకారముగా వెంబడిస్తూ దేవుని సంకల్పమును నెరవేర్చి మనల్ని అర్పించుకొందాం, అప్పుడే క్రీస్తు సువార్త విస్తరించి, క్రీస్తు సంఘాలు పెరుగుతాయి- అనేక ఆత్మలు రక్షింపబడి సంఘంలో చేర్పబడుతారు.

1 పేతురు 1:18-20, 1 కొరింథీ. 2:7, 2 తిమోతి 1:9, తీతు 1:2

**ఉదాహరణ:-** మత్తయి 28:18, మార్కు 16:15,16, లూకా 24:44-47.

సర్వలోకానికి సువార్త ప్రకటించండి. "సత్యాన్ని ప్రసంగించడం ఒక్కొక్క క్రైస్తవుని మీద మోపబడిన భారం.

- **1 కొరింథీ. 1:19-20 :-** మనము దేవుని సంకల్పమును ఆయన జ్ఞానము ప్రకారమే ప్రకటించాలి.
- **అపో.కార్యములు 8:4 :-** మనము లోకమంతట సంచరించి ప్రతిచోట సువార్త ప్రకటన చేయాలి, నేర్పించాలి.
- **1 తిమోతి 4:16 :-** మనము ఉపదేశ విషయములో బహు జాగ్రత్త వహించి ఉపదేశం మీద కట్టుబడి సిలువ మరణ సువార్తను బోధించాలి.
- **2 తిమోతి 4:2 :-** వాక్యమును ప్రకటించుము, అంగీకరించిన అంగీకరించకపోయిన ఏ సమయమైన సరే సువార్తను బోధించి నేర్పించాలి.

**2. భూలోకమందంతట పాపము నిండియుంది. ఈ భూలోకం ఎల్లప్పుడు పాపమనే చెరలో బానిసయైయున్నదనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి.**

- **ఎఫెసీ. 4:17-19 :-** లోకములో జీవించువారు అనేకులకు వారి గురించిన అవగాహన మోసమైన స్థితిలో వున్నారని ఎరుగకనే వున్నారు.
- **యోహాను 3:16-18 :-** భూలోకమందంతట మానవులు ఉగ్రతలో ఉన్న మానవులందరి కొరకు క్రీస్తు మరణించాడు.
- **అపో.కార్యములు 1:6-8 :-** భూదిగంతముల వరకు జీవించుచున్న ప్రజలు పాపమనే బానిస క్రిందనే వున్నారు.
- **అపో.కార్యములు 8:1-5 :-** సువార్త వాక్యమును ఈ భూలోకమందంతట ప్రకటించుచు సంచారము చేయవలెను.

**3. సర్వసృష్టిలో వున్న సకల జనులను, ప్రతి మానవుల స్థితిని చూచి వారిని ముందే ఏ అంచనా వేయకూడదు.**

- **రోమీయులు 1:16 :-** క్రీస్తు మరణ సువార్త అనునది అన్ని దేశాలకు, సకల ప్రజలకు, అంటే అన్ని విధములైన మానవులకు ప్రతివానికి దేవుని వలన ఏర్పరచబడిన సంకల్పము.
- **అపో.కార్యములు 10:34 :-** దేవుడు పక్షపాతికాదని (Salvation is All Nation. God is not selfiish) రక్షణ అన్ని దేశాలకు, అన్ని ప్రాంతా లకు తెలియాలని దేవుడేర్పరచాడు.
- **అపో. కార్యములు 15:11 :-** ప్రభువైన యేసు క్రీస్తు కృప ద్వారా మనమును రక్షించగలమని నమ్ముచున్నాము.
- **యాకోబు 2:1-5 :-** విశ్వాసమందు పక్షపాతిగలవారై యుండకుడి. దేవుని వారసులగుటకే దేవుడే ఏర్పరచుకొన్నాడు.
- **1 కొరింథీ. 1:26 :-** మనము అన్నీ సమయాలలో వీళ్ళు మాత్రమే యోగ్యులు, మిగతావారు యోగ్యులు కాదని మనకు మనమే వారిని తీర్పు తీరుస్తున్నాము. ప్రతి ఒక్కరము దేవుని న్యాయ తీర్పుముందు నిలువబడినవారమై యున్నాము.

**4. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును.**

విశ్వాసము - నమ్మకము ఈ రెండు బాప్తిస్మమునకు ప్రాముఖ్యము. (బాప్తిస్మము అనునది Most Important) మార్కు 16:16.

- **అపో.కార్యములు 2:37-47 :-** మొట్టమొదటి పేతురు ప్రసంగమైనది నమ్మకము - విశ్వాసము. ఈ రెండును మనకు అవసరమైయున్నదని బోధించుచున్నది.
- **అపో.కార్యములు 8:12,36-30 :-** స్త్రీలును, పురుషులను విశ్వసించినప్పుడు, నమ్మి బాప్తిస్మము పొందిరి.
- **అపో.కార్యములు 10:47-48 :-** మొట్టమొదట అన్యజనులు కూడా యేసుక్రీస్తు నామమమందు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించిరి.
- **అపో.కార్యములు16:14-15 :-** తుయతైరా (ఫిలిప్పీ) పట్టణస్తురాలును ఆ యింటివారును బాప్తిస్మము పొందిరి.
- **అపో.కార్యములు 18:18 :-** కొరింథీయుల వారు అనేకులు సువార్త విని విశ్వసించి నమ్మి బాప్తిస్మము పొందిరి.
- **అపో.కార్యములు 19:1-5 :-** యోహాను వలన బాప్తిస్మము పొందుకున్న వారు కూడా పౌలు మాటలు విని యేసు నామమున బాప్తిస్మము పొందిరి.
- **అపో.కార్యములు 22:16 :-** లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనమని అననీయ ద్వారా పౌలుకు బోధింపబడింది.

**5. నేను మీకు ఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. క్రీస్తు చెప్పిన మాటలకు లోబడియుండవలెను. మత్తయి 28:20.**

- **హెబ్రీయులు 5:8-9 :-** క్రీస్తు తనకు విధేయులైన వారందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.
- **అపో. కార్యములు 4:11-12 :-** మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామమునే "క్రీస్తు నామమునే" మనకు రక్షణ కలుగును. యోహాను 14:6.